క్లుప్తంగా

మద్ది అంజన్న సన్నిధిలో...


ఎంపీ శ్రీధర్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామిని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు మంగళవారం దర్శించుకున్నారు. తొలుత ఈవో ఆకుల కొండలరావు ఎంపీకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఎంపీకి ఆలయ అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. శేషవస్త్రాన్ని కప్పి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం అన్నసమారాధనలో శ్రీధర్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు.

వంట పాత్రల పంపిణీ

బుట్టాయగూడెం: అమ్మపాలెం లూథరన్ స్కూల్‌కు కేఆర్‌పురం సర్పంచ్ ఉయికే బుజ్జి దొర చేతుల మీదుగా మంగళవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. జగనన్న గోరుముద్ద పథకంలో మిడ్ డే మీల్స్ వంట చేసేందుకు ఈ పాత్రలను పంపిణీ చేసినట్లు ఆయన చెప్పారు.

25న ప్రారంభం

జంగారెడ్డిగూడెం: పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆర్డీఓ కార్యాలయాన్ని ఈనెల 25వ తేదీన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కలిసి ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం భవనాన్ని ఎలీజా పరిశీలించి ప్రారంభోత్సవ ఏర్పాట్లపై పర్యవేక్షించారు.

గురజాలకు సత్కారం


పార్థసారథిని సత్కరించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే ఎలీజా అన్నారు. సమర్థవంతంగా పనచేయడంలో జంగారెడ్డిగూడెం మండల జేసీఎస్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడంతో జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు శివరావు అధ్వర్యంలో జేసీఎస్ కన్వీనర్ గురజాల పార్థసారథిని ఎమ్మెల్యే ఎలీజా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ముస్లిం సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జావీద్, మస్తాన్, కౌన్సిలర్ నేకూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంగా జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి


ద్వారకాతిరుమల: దొరసానిపాడులో జగన్ సంక్షేమ పాలనను వివరిస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు


జంగారెడ్డిగూడెం రూరల్: దేవులపల్లిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు


చింతలపూడి: పాత చింతలపూడిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు పిలుపునిచ్చారు. మండలంలోని దొరసానిపాడులో సోమవారం రాత్రి పల్లెనిద్ర చేసిన ఆయన, మంగళవారం ఉదయం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా చేకూరిన లబ్ధిని వివరించడంతో పాటు, ప్రతిపక్షాల వైఫల్యాలను ఎత్తిచూపారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను వివరించారు. అలాగే మళ్లీ జగన్‌ను సీఎం చేసుకోవడం ద్వారా చేకూరే ప్రయోజనాన్ని తెలియజేశారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, గ్రామ సర్పంచ్ లక్కాబత్తుల సిద్ధిరాజు, ఎంపీటీసీ అల్లాడ హరేరామకృష్ణ, మద్దిపాటి చిన్న సోమేశ్వరరావు, డీజే రాజు, మానుకొండ రాంబాబు (పండు), బుసనబోయిన వంశీ, మంచెం మోహన్, కర్రి జటేశ్వర రావు, మట్టా వెంకట్రావు, చిట్టిబొమ్మ ప్రసాద్, మానుకొండ సుబ్బారావు, జేసీఎస్ మండల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, చిలుకూరి సుబ్రహ్మణ్యం, షేక్ భాషా తదితరులున్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

చింతలపూడి: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పాలన సాగుతుందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు అన్నారు. పాతచింతలపూడి సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లేను బోర్డును ప్రారంభించారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎన్ రాంబాబు, సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం ఇమ్మానియేలు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కాంతారావు, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మిరియాల దిలీప్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. రాఘవాపురం సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్ కోండ్రు వజ్రకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిపైనే జగనన్న దృష్టి

లింగపాలెం: అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ లబ్ధి అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని గ్రామ సర్పంచ్ కొత్తూరి మౌనిక అన్నారు. మంగళవారం ధర్మాజీగూడెం గ్రామ సచివాలయం-1 వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి వరప్రసాద్, మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వర రావు, మండల సచివాలయ కన్వీనర్ అన్నపనేని శాంతరావు, పార్టీ నాయకులు చీదరాల ప్రసాద్, కాట్రు అంకమయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లిలో...

జంగారెడ్డిగూడెం రూరల్: దేవులపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఎంపీపీ కొదమ జ్యోతి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సర్పంచ్‌లు దోరేపల్లి సత్యనారాయణ, బుద్దాల సీతారామరాజు, పారేపల్లి నాగేంద్ర, పార్టీ నాయకులు గంజి వినోద్, గురజాల పార్థసారథి, కేతినేని బాలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు

కుక్కునూరు: సంక్షేమ పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, సర్పంచ్ రావు మీనా పేర్కొన్నారు. మంగళవారం కుక్కునూరు సచివాలయం-1 పరిధిలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో రావు వినోద్, మొకరాల హరీష్, సూర్ల రాము, వినపాల ప్రభాకర్, రాయి సత్యనారాయణ, అయితా కోటేశ్వరరావు, జక్కం నాగేశ్వరరావు, పగిళ్ల అల్లేష్, రావి మధు తదితరులు పాల్గొన్నారు.

పి.రాజవరంలో...

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం పి.రాజవరంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి రాష్ట్రానికి మళ్లీ జగన్ ఎందుకు కావాలి అని వివరించారు. అలాగే గడచిన నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను వివరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చందా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు బోదా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ కోర్సా పోచమ్మ, సర్పంచ్ సోయం కాంతమ్మ, ఎంపీటీసీ సున్నం సురేష్, నాయకులు చిట్టిబొమ్మ శ్రీనివాసరావు, బూరుగు ప్రేమ్‌కుమార్, శ్యామల సుబ్బారెడ్డి, సూరిశెట్టి ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

బయ్యనగూడెంలో...

కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో మంగళవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, ఎంపీటీసీ తేలే శ్రీను, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చిక్కాల దుర్గాప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బాజీ, సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి కోరుకొండ లలిత, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కంభంపాటి బుజ్జిబాబు, దూలపల్లి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల మేరకు అన్నింటిని నెరవేర్చారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి అన్నారు. పోలవరం మండలం గూటాల గ్రామంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు బండారు అప్పారావు, సుంకర అంజిబాబు, సర్పంచ్ ఎస్.ప్రసాద్, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ ఫాతిమున్నీసా, వైఎస్సార్‌సీపీ నాయకులు కరిబండి సుబ్బారావు, కోరసిక శ్రీను, పి.శ్రీను, జేసీఎస్ మండల కన్వీనర్ మాదేపల్లి సాయిరామ్, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమిస్తూ..


జంగారెడ్డిగూడెం: 3వ సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించిన వైఎస్సార్ సీపీ నేతలు

జంగారెడ్డిగూడెం: పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, నాయకులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. అలాగే సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం బత్తిన లక్ష్మి మాట్లాడుతూ గత ప్రభుత్వాల వైఫల్యాలను ఒకొక్కటిగా అధిగమిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైఎస్సార్ సీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, సచివాలయ కన్వీనర్ చలమాల శ్రీనివాస్, కౌన్సిలర్లు ఉగ్గం దుర్గాప్రసాద్, సంకు సురేష్, నేకూరి కిషోర్, అయినా వెంకటరమణమూర్తి, లోకవర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో 9వ వార్డులో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు చిటికల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


లింగపాలెం: ధర్మాజీగూడెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం


కుక్కునూరు: వైఎస్సార్ సీపీ జెండాను ఎగరవేస్తున్న కుచ్చర్లపాటి నరసింహరాజు, పార్టీ శ్రేణులు


బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం పి.రాజవరంలో ప్రభుత్వ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించిన దృశ్యం


కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


పోలవరం రూరల్: గూటాలలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా

జంగారెడ్డిగూడెం: పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా అన్నారు. పట్టణంలోని 7వ సచివాలయ పరిధిలో 20వ వార్డులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాన్ని అందించారని, ఇంకా ఎవరైనా అందని వారుంటే వారికి కూడా అందించాలనే తపనతో ప్రత్యేక కార్యక్రమాలు సైతం అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకూ వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, చేస్తున్న అభివృద్ధి గురించి వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య, కౌన్సిలర్ కటారి వాసు, ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్లు ఉగ్గం దుర్గ ప్రసాద్, నేకూరి కిషోర్, ఎల్.వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధి పనుల్లో అవినీతికి పాల్పడితే చర్యలు

లింగపాలెం: మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ ఆర్ రాము హెచ్చరించారు. 2022-23 ఆర్థిక సంవత్సర పనుల వార్షిక తనిఖీల అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏపీవో జి వరలక్ష్మి ఏడాది కాలంలో జరిగిన పనుల పురోగతిని, ఖర్చుపెట్టిన నిధుల వివరాలను వివరించారు. గత ఏడాది 1,231 పనులకు గాను రూ 15.37 కోట్లను ఖర్చు పెట్టినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా రూ.90,160 రికవరీకి సిబ్బందిని పీడీ ఆదేశించినట్లు తెలిపారు. సర్పంచ్ తగరం హేమలత, ఎంపీడీవో ఎస్ ఆశీర్వాదం, పథకం విజిలెన్స్ అధికారిణి శ్రీదేవి, ఎస్ఆర్పీ ఎం.గోవింద్ పాల్గొన్నారు.

'ఫిష్ ఆంధ్రా'తో నిరుద్యోగులకు ఉపాధి


బుట్టాయగూడెంలో ఫిష్ ఆంధ్రా షాపు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు


కొయ్యలగూడెంలో ఫిష్ ఆంధ్ర భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు, మత్స్యకారులు

బుట్టాయగూడెం: వినియోగదారులకు నాణ్యమైన చేపలు అందించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఫిష్ ఆంధ్రా షాపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా షాపును మంగళవారం బాలరాజు ప్రారంభించారు. సుమారు రూ.2 లక్షల 26 వేల వ్యయంతో ఈ ఫిష్ ఆంధ్రా షాపును ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ కారం శాంతి, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీటీసీ తెల్లం రమణ, సర్పంచ్‌లు మడకం రామలక్ష్మి, తెల్లం వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ఎం.వెంకమ్మ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ బాజీ మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషితో మత్స్యశాఖ సిరులను కురిపిస్తుందని తద్వారా మత్స్యకారులు అభివృద్ధి దిశలో పయనిస్తున్నారు అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. జంగారెడ్డిగూడెం డివిజన్ మత్స్యశాఖ అభివద్ధి అధికారి మంగారావు ఆధ్వర్యంలో మంగళవారం కొయ్యలగూడెంలోని కన్నాపురం రోడ్డులో నూతనంగా నిర్మించిన ఫిష్ ఆంధ్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. కొయ్యలగూడెం మండలంలో ఫిష్ ఆంధ్ర భవనాల ద్వారా 120 కుటుంబాల వారు లబ్ధి పొందుతున్నారన్నారు. అనంతరం సంఘ పెద్దలను ఎమ్మెల్యే సత్కరించారు. సర్పంచ్ ముప్పిడి విజయ్ కుమారి, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఫిషరీస్ కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గుబ్బాలు, మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు పాండ్రంకి శ్రీనివాస్, కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభం

కొయ్యలగూడెం: బయ్యనగూడెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన సచివాలయం-2, రెండు రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. స్థల దాతలు బాలం వెంకటేశ్వరరావు, బాలం సత్యనారాయణ, తుమ్మలపల్లి రామారావులను సత్కరించారు. సరిపల్లిలో రూ.22 లక్షల ఏడబ్ల్యూపీ నిధులతో నిర్మించిన ఫౌండేషన్ ప్లస్ పాఠశాలను ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు.